తలెత్తి చూశాడు గోపాల్.

ఆకసాన మబ్బు బాగా ముసిరి ఏ క్షణాన్నైనా వర్షం వచ్చేట్లుంది!

'ఈ చలి వాతావరణాన్ని సెలబ్రేట్ చేసుకోవల్సిందే!' అతని పెదవులపై మందహాసం.

పక్కనే అతని అంతరాత్మ 'రెస్పాన్స్'. నిన్నటిరోజున ఎండవేడి పెనం మీదున్నట్లుందనీ సెలబ్రేట్ చేసుకున్నావా! నా భార్య నెలతప్పిందనీ, ఆఫీస్‌లో ఇయర్లీ ఇంక్రిమెంట్ శాంక్షన్‌కు, ప్రమోషన్ రాబోతోందనే పుకారుకు, కలలో నిధి దొరికితే అది వాస్తవం కావాలనీ... ఇలా ఏ సందర్భాని కనిచెప్పు, నువ్వు సెలబ్రేట్ చేసుకోనిది...బ్లడీ!'



— వి.యం.ఎస్. సరస్వతి

ఈ చురక చాలనట్లు పులిమీదపుట్రలా అప్పుడే భార్య తిట్లు చెవుల్లో గింగురుమన్నాయి 'మీ వ్యసనం కాదుకానీ అంతా నా ఖర్మ! నవ్వుకు, ఏడుపుకు ఆఖరుకు జలుబుకు మందు అదే... మంచినీళ్ల ప్రాయంలా ఖర్చుపెట్టే ఆ డబ్బే ఉంటే సగం నెలపైన ఇంటిఖర్చుల కొచ్చేనా...'

అనుపమ ఏమంది—వ్యసనం అని కదూ?

నిజమే!

వగరు—తిమ్మిరి—గొంతుమంట కలగలిసిన నిషాకు అలవాటుపడ్డాక పదేపదే దాన్నే కోరుకోవడమే వ్యసనం!

ఈ నిషా కోసం ఆర్జిస్తున్నది చాలక ఆఫీస్ కొలీగ్స్‌ముందు (ఆఫ్‌కోర్స్, అప్పు కోసమే అయినా) చెయ్యి చాస్తుంటే వాళ్లెంత చులకనగా చూస్తున్నారనీ...

ఆఫ్టరాల్, అటెండెంట్ లింగం, నూటికి పది రూపాయలు ఇంట్రస్ట్ డిమాండ్ చేసినా తలొగ్గడం తాగుబోతుల లక్షణంకాక మరేమిటి?

తెలిసినవాళ్లంతా నవ్వుతున్నారు.

ముఖాన్నే డ్యామేజ్ కామెంట్స్.

ఛీ!

ఇదీ ఓ బ్రతుకే—

చిరాగ్గా తల విదిలించాడు గోపాల్.

భార్య చుట్టూ జనం అవమానిస్తున్నారనీ, ఆత్మాభిమానం దెబ్బతింటోందనీ ఇలాకాసేపు శ్మశానవైరాగ్యంగా వెనుకంజవేసినా తన నరనరానా జీర్ణించుకున్న నిషా అంతతేలిగ్గా మార్చుతెస్తుందా?

తనను విమర్శించే వారికి సుఖపడ్డం తెలీదు—

మగవాడి స్వేచ్ఛాజీవనానికి భార్య గుదిబండ—

లెట్ ఆల్ గోటూ హెల్!

ఎవర్నీ తను లెక్క చేయడు—

తాగినప్పుడు ఎవరినైనా పరుషంగా పన్నెత్తుమాటంటాడా?

మౌనంగా ఇంటికిచేరి దుప్పట్లో తలదూరుస్తాడు, తనలోతానే ఏదో సణుక్కుంటూ—

ఇంకేవిధంగా తనవల్ల ఇతరులకు డిస్టర్బెన్సని సెలబ్రేట్ చేసుకోవడం మానెయ్యాలి?

నథింగ్ డూయింగ్!

ఈ క్షణాన వగరు—తిమ్మిరి—గొంతుమంట కావాల్సిందే...

అఁ!

అదేకదా స్వర్గానికి దగ్గరిదారంటే—

‘అమ్మా! మందు తల్లీ వచ్చేస్తున్నా! ఇప్పటికే ఆలస్యమైపోయింది. నన్ను మన్నించు! నీ బిడ్డను నిషాసుఖంలో ముంచెయ్యమ్మా...’ ఆకాశాన్నుండి చినుకులు నేలపై రాలేలోపే ‘బార్’లో ఉన్నాడు గోపాల్.

★ ★ ★

ఇంట్లో గోపాల్ అత్తామామలకు మహదానందంగా ఆతిథ్యమిస్తోంది అనుపమ.

అందునా వాళ్లామె కన్నవారే కాబట్టి ఆ హుషారు చెప్పనలవికానిది.

తూలుతూ ఇంట్లో అడుగు పెట్టాడు గోపాల్.

చికెన్—గారెముక్కలతో నోట్లోకి పోబోతున్న మామగారి చెయ్యి ఆగిపోయింది అల్లుణ్ణాస్థితిలో చూస్తూనే.

‘మొదట్లో బాగానే ఉండేవారమ్మా! ఆఫీస్‌లో చెడుస్నేహాల వల్ల ఇలా అయ్యారు... ఇదీ ఏ పండుగకో, పబ్బానికో అంతే!’ తల్లి విడ్డూరపోతుంటే భర్తను సమర్థిస్తూ మాట్లాడింది అనుపమ.

‘బుద్ధిలేకపోతేసరి! మా వాళ్లు ఇంట్లో ఉన్నప్పుడు బలహీనత అరికట్టుకోలేరా? వాళ్ల ముందు నా తల కొట్టేసినట్లుగా ఉంది...’ భర్తకెదురెళ్లి లోగొంతుకతో మందలించింది.

‘జనాంతికంగా మాత్రం’ రండి! కాళ్లు, చేతులు కడుక్కొస్తే భోజనం వడ్డిస్తాను. మీకిష్టమైన వంటకాలే చేశాను...’

గోపాల్ తాగొస్తే ఎవరితోనూ మాట్లాడడు. దుప్పట్లోకి దూరడమే సుఖంగా అనిపించే రివాజుకొద్దీ ఇప్పుడు అదేపని చేశాడు.

‘నీ చిన్నప్పుడు మీ నాన్న తాగేవాడే కానీ ఇలా కడుపుమాడ్చుకొని పడుకొనేవాడు మాత్రంకాదమ్మా! నేను పట్టుబట్టి ఆ పాడు అలవాటునుంచి మీ నాన్నను తప్పించాను. నువ్వూ మార్చుకో నీ భర్తను. లేకుంటే చాలా కష్టనష్టాలున్నాయమ్మా భవిష్యత్‌లో...’ అంటూ కూతురు ఏమేంచేస్తే అల్లుడు మారగలడో ఆ చిట్కాలన్నీ ఉపదేశించింది భానుమతమ్మ.

ఆ ఆచరణలోభాగంగా భర్తకోరిక ప్రకారం పక్కపై పడుకొనేదిలేదంటూ తొలిసారంగా భీష్మించుకూర్చుంది అనుపమ.

అతని జిహ్వాకనువైన పాకాలు వండడము తగ్గించేసింది.

అతన్తో మునుపట్లా ముచ్చట్లు మానుకొంది.

అన్నీ భరించినంతకాలం భరించి ఒకరోజు బరస్ట్ అయ్యాడు గోపాల్.

‘నీ కొత్త కొత్త పన్నాగాలు ఎందుకో అర్థంచేసుకోలేనంత వెర్రివాడిని కాను. నాకిష్టమైన పద్ధతిలో నడుచుకొనేట్లయితేనే ఈ ఇంట్లో

‘అమ్మా! మందు తల్లీ వచ్చేస్తున్నా! ఇప్పటికే ఆలస్యమైపోయింది. నన్ను మన్నించు! నీ బిడ్డను నిషాసుఖంలో ముంచెయ్యమ్మా...’ ఆకాశాన్నుండి చినుకులు నేలపై రాలేలోపే ‘బార్’లో ఉన్నాడుగోపాల్

ఉండు! లేకుంటే మీ పుట్టింటికెళ్లిపో...’ అంటూ మీదిమీదికొచ్చి ఆమెను కొట్టినంతపని చేశాడు.

తనతండ్రి రోజుల్లోలా ఈరోజుల్లో మగవారు సానుకూలంగా దారికొచ్చే రకాలా?

ఇప్పుడేం చేయడం?

అనుపమ తగ్గేకొద్దీ అతను పెట్రేగసాగాడు.

ఆమె అభిమానం దెబ్బతింది.

పెట్టేబేడా సర్దుకొని ఆవేశంగా బయటికి నడిచింది.

‘ఏం, నన్ను బెదిరిస్తున్నావా? నువ్వు లేకుంటే నేను బ్రతకలేనా? వెళ్లవే వెళ్లు’ మగదురహంకారంతో కోపంగా నేలను తన్నాడు గోపాల్.

‘ఈ విషాదాన్నీ సెలబ్రేట్ చేసుకోవాలి!’ అనిపించిందేతడవు అటుమళ్లాడు.

అటుపై నోటికి ఇంపుగా భోజనం లేదనీ, పక్కపై ఆ సుఖం కరవైందనీ, భార్య పోషణ లేక సన్నబడిపోతున్నాడనీ...

అన్ని బెంగలకూ ‘సెలబ్రేషన్!’

ఆఖరుకు ‘ఇక తాగితే ఛస్తావ్! మందే కావాలో, బ్రతుకే కావాలో ఛాయిస్ నీదే...’ అని డాక్టర్ అల్టిమేటం ఇచ్చేంతవరకొచ్చింది పరిస్థితి.

‘ఓ మందుతల్లీ! నాపై ఎందుకమ్మా ఇలా కక్షకట్టావు?’ అయ్యగారు వాపోతూ ఈ రహస్యం బయటపెట్టకుండా ‘నీమాటే వింటాను. ఇక తాగను. నీ మీదొట్టు!’ అంటూ తన అతితెలివినంతా ప్రదర్శించాడు వేరేగత్యంతరం లేక భార్య పుట్టింటికి చేరి.

మనిషి బాగా తగ్గిపోయి, కళ్లల్లో ప్రాణాలు పెట్టుకొని, ఆశగా తన సన్నిధికై అర్థిస్తూ ‘మన ఇంటికి పోదాంరావూ?’ అంటూంటే కదిలిపోయింది పిచ్చితల్లి అనుపమ.

అతన్ని ఆర్తిగా వాటేసుకొంది.

‘అబ్బ! ఈ శుభసందర్భాన్ని సెలబ్రెట్ చేసుకోవాలి!’

గోపాల్ అలవాట్లో పొరపాటుకు పక్కనే లోపలి జీవుడు ‘చచ్చిఊరుకొంటా మారేగోపాలం! నీ సెలబ్రేషన్ పాడుగాను... నాకెందుకింత త్వరగా ఇంకో శరీరాన్ని వెదుక్కొనే అవస్థపెడతావ్!’

జావకారిపోయాడు గోపాల్.

ఇదేంతెలియని భార్యమాత్రం ‘వణికిపోతున్నారేమిటండీ! భార్య అండలేకుంటే ఏ మగాడైనా ఇంతే! వేళవేళలకు అన్నీ అమరిననాడే మగాడికి ప్రకాశం! ఇంకెన్నడూ నన్ను విడిచిపెట్టాలని చూడకండి! పదండి, మనింటికి పోదాం...’ అంది.

●

## రమ్య ముందు జాగ్రత్త



నటిగా ఎక్కువకాలం చిత్రరంగంలో ఉండాలంటే గ్లామర్ పాత్రలతోపాటు నటనకు ప్రాధాన్యత వుండే పాత్రలలో నటించాల్సిన అవసరం ఎంతైనా వుందంటుంది. రమ్యకృష్ణ వయసు పెరిగేకొద్దీ గ్లామర్‌ను కాపాడుకోవడానికి అనేకమైన జాగ్రత్తలు తీసుకోవాలని అంటోంది. దశాబ్దం నుంచి కూడా రమ్యకృష్ణ తన వయసును కన్పించకుండా గ్లామరస్‌గా కన్పించడానికి ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నది. కొత్తగా వచ్చే తారలతో ఆమె పోటీపడుతూ, ఇవ్వాళ్టికి నంబర్ 1 స్థానంలో వుండగలగడం నిజంగా ఆమెకే చేతనయ్యింది.

